

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | సోమవారం 06 నవంబర్ 2023 | www.navatelangana.com

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పోలీసు అధికారుల సూచన
- రాఫిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో పలుచోట్ల కవాత

6లో..



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రచార రథం అడ్డగింత

- డొంకేశ్వర్ మండలం అన్నారంలో..
- ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామస్తుల ఆవేదన

వార్త మెయిన్ పేజీలో..



వరి కోత కష్టాలు

- రేట్లు పెంచిన హార్వెస్టర్ యజమానులు
- గంటకు రూ.2500 నుంచి 3,500 వరకు వసూలు
- ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాలు
- పెట్టుబడులు పెరిగాయని రైతుల ఆవేదన

వానాకాలంలో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలి ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు వరికోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-నసురుల్లాబాద్

8లో..



కేసీఆర్‌ను గెలిపించాలి

- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ బీబీ పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

మైనారిటీలకు అన్ని విధాలుగా సహకరించిన కేసీఆర్‌ను కామారెడ్డిలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ కామారెడ్డి జిల్లాలో ఏడు కోట్ల 50 లక్షల రూపాయలతో 750 మంది ముస్లింలకు మైనార్టీ రుణాలు, షాదీ ముబారక్, పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారని పేర్కొన్నారు. మనందరం తప్పకుండా కారుగుర్తుకు ఓటేసి కామారెడ్డి ఎమ్మెల్యేగా ప్రియతమ నాయకుడిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంప గోవర్ధన్, కామారెడ్డి ఎన్నికల ఇన్చార్జ్ షేరి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎం.కె.ముజీబొద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ బీబీపాటిల్

విధుల్లో మినహాయింపు లేదు

- ఎన్నికల విధులను సిబ్బంది తప్పక నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విధులు కేటాయించిన సిబ్బంది తప్పక విధులు నిర్వహించాలని, అందులో ఎలాంటి మినహాయింపు లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. ఆదివారం కలెక్టరెట్‌లోని కంట్రోల్ రూమ్‌ను సందర్శించి నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అక్టోబర్ 28, 30 తేదీలలో మొదటి విడతగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు, మెమోలు జారీ చేశామని తెలిపారు. పోలింగ్ సజావుగా నిర్వహించుటలో పిఓలు, ఏపీవోల పాత్ర కీలకమని అన్నారు. విధులు కేటాయించిన వారికి ఏ కారణాల చేత కూడా మినహాయింపు ఉండదని తప్పక విధులకు హాజరు కావాలని, లేనిచో ఎన్నికల నియమావళి మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటి దశ శిక్షణకు హాజరుకాని 91 మందికి ఈ నెల 8న ఉదయం ఆయా నియోజకవర్గ కేంద్రాలలో మాస్టర్ ట్రైనీలచే ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. వీరందరికీ ఉత్తర్వులు అందజేయడంతో పాటు, అదర్ పోలింగ్ అధికారులుగా నియమించిన 124 మంది ఐకెపి సిబ్బందికి సమాచారం అందించవలసిందిగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో నోడల్ అధికారులు రాజారామ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్


పిచ్చికుక్కల స్వైర విహారం

- మద్నూర్‌లో ముగ్గురికి గాయాలు
- బాల్కొండలో గుంపులుగా సంచరిస్తున్న వీధికుక్కలు
- బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న ప్రజలు

8లో..







పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-రెంజల్/లింగంపేట్/రామారెడ్డి

మండలంలోని నీల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. స్థానిక సర్పంచ్ లలిత రాఘవేంద్ర ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలిద్, రాఘవచారి, అక్తర్, గబ్బర్ బేగ్, లింగం, సుల్తాన్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బోర్గాం గ్రామంలో రెంజల్ సింగిల్‌విండో చైర్మన్ మొయినుద్దీన్, బోర్గాం ఉపసర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నజీముద్దీన్, బాబన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించినట్టు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు. మండలంలోని ఐలాపూర్, రాంపల్లి, రాంపల్లి స్కూల్ తండాలో సర్పంచులు, ఎంపీటీసీలు ప్రచారం నిర్వహించారు.

గడపగడపకూ ప్రచారం

రామారెడ్డి : మండల కేంద్రంతో పాటు ఇస్సన్నపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారాన్ని ఎంపీపీ దశరథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ పోతూనూరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే, కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి సురేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి, కెసిఆర్‌ను సీఎం చేసి అభివృద్ధిని చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందూరి లింబాద్రి, ఇస్సాయిపేట బైరయ్య, ల్యాగల మహిపాల్, రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో బీఆర్ఎస్ జోరు..

ఎడపల్లి : మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మండల కేంద్రంతోపాటు మంగల్‌పాడ్, కుర్నపల్లి, పోచారం, ఎమ్మెస్సీఫారం, తదితర గ్రామాలలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఎంపీటీసీ నాయుడు స్రవంతి పోతన మనిషారెడ్డి ఆధ్వర్యంలో, పోచారంలో ఎంపీటీసీ పద్మ ముత్తన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

ఎల్లారెడ్డి కాంగ్రెస్ అడ్డా

- నెల రోజుల్లో కేసీఆర్ సర్కార్ పాలన ఖతం
- ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలి
- ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్‌రావు

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్‌కు అడ్డా అని, నెలరోజులలో కేసీఆర్ ప్రభుత్వం పాలన ఖతం అవుతుందని, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఐటీ సెల్ చైర్మన్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల సభలో ప్రసంగించారు. నిరుపేదలకు అర్హులైన వారికి లింగంపేట్‌లో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని, పక్కా ఇల్లు నిర్మిస్తానని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంటి పనిమనిషిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. పిలిస్తే పలుకుతానని నాలుగున్నర ఏండ్లు గ్రామగ్రామాన సేవలు చేశానని కాంగ్రెస్ అభ్యర్థి గుర్తు చేశారు. ఒక రూపాయి జీతంతో ప్రజలకు సేవకునిగా పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గతంలో జహీరాబాద్ ఎంపీగా పోటీ చేశానని ప్రజలకు విద్య వైద్య ఇతర ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఇప్పించానని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాల కల్పన, జాబ్ మేళాలు నిర్వహిస్తే తనపై ఎమ్మెల్యే సురేందర్ పోలీసులతో కేసు నమోదు చేయించారని గుర్తు చేశారు. ప్రజలకు సేవలు చేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. తన పీఏలు ఫోన్ లేపబోరని, గెలిచి తాను అమెరికా పోతానని తనపై బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో ఇతరులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ ఖండించారు. కాంగ్రెస్ పార్టీని ఓడించే సత్తా వారికి లేదన్నారు. కార్యక్రమంలో లింగంపేట్ జెడ్పీటీసీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ కాసిఫ్, సర్పంచులు రామ్‌రెడ్డి, సతీష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, సునీత, ప్రకాష్, రాజయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ నారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న జెడ్పీటీసీ



అభివాదం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

బిఆర్ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది. ఆదివారం లింగంపేట్ మండలంలోని జిఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో లింగంపేట్ జెడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి సొంతగూటికి చేరుకున్నారు. దీంతో మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి స్వాగతం పలికారు.

అలాగే మోతే సర్పంచ్ ఏలేటి రామ్ రెడ్డి, వార్డ్ సభ్యులు, సూరాయపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డితో పాటు పాలకవర్గం సభ్యులు, ఎక్కపల్లి సర్పంచ్ సతీష్ గౌడ్, పాలకవర్గం సభ్యులు, పరమల్ల, మాలోత్ తండా సర్పంచ్ సునీత ప్రకాష్, ఒంటరిపల్లి సర్పంచ్ రాజయ్య, పోతయ్యపల్లి ఎంపీటీసీ కళ్యాణి దత్తు, లింగంపల్లి ఎంపీటీసీ భాగవ సాయిలు, లింగంపేట్ ఉపసర్పంచ్ కౌడా రవి, మోతే ఉప సర్పంచ్ బుయ్య స్వామి, శెట్టిపల్లి మాజీ సర్పంచ్ కమల కిషన్, మాజీ ఉపసర్పంచ్ కిష్టా గౌడ్, లింగంపేట్ మాజీ ఎంపీపీ అంబిరియా నాయక్, మెంగారం ఉప సర్పంచ్ బాల సాయిలుతో పాటు పలువురు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరలేదు : మంబోజిపేట్ సర్పంచ్

కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తన పేరు సోషల్ మీడియాలో వచ్చిందని కాంగ్రెస్ పార్టీలో చేరలేదని ఆయన ఖండించారు. కావాలనే కొందరు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని రెంజల్, దూపల్లి, సాటాపూర్, నీలా, బోర్గాం గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. మండల కేంద్రంలో రెంజల్ మండల ఇన్చార్జి అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగభూషణం రెడ్డి, ఆధ్వర్యంలో ముస్లిం కాలనీలలో విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నీల గ్రామంలో గంగా కృష్ణ, ఎమ్మెల్ రాజు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం జోరు అందుకుంది. దూపల్లి గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాములు ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వహించారు. సాటాపూర్ గ్రామంలో సీనియర్ నాయకులు నితిన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు, బోర్గం గ్రామంలో గ్రామ అధ్యక్షులు చిరడ్డి రవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, గొజ్జ భూమన్న, ఆధ్వర్యంలో గడప గడప కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, హనుమాన్లు, అహమ్మద్ చౌదరి, ఎకిన్, ఇబ్రహీం, రహీం, సల్మాన్, సిద్ధ సాయిలు, గైన కిరణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మా మద్దతు సురేందర్‌కే : ఆర్యవైశ్య సంఘం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఎల్లారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్‌కు మద్దతిస్తూ ఆదివారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, స్థానిక ఉప సర్పంచ్ పోతూనూరి ప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పడిగెల శ్రీనివాస్, వెంకట్, అడ్డగుల్ల శ్రీనివాస్, అశోక్, మురళీధర్, కృష్ణ, శ్రీధర్, సుధాకర్, చందు, బాలచంద్రం తదితరులున్నారు.

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాటలు ముదిరాజులు ఎవరు నమ్మబోరని శాసించే చట్టసభల స్థానాలు వదిలేసి కేవలం చిన్నాచితక పదవులకు ఆశపడి బిఆర్ఎస్ పార్టీ వత్తాసు పలుకుతున్నారని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి అబ్రబోయిన స్వామి ముదిరాజ్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్క స్థానానికి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కముదిరాజుకు టికెట్టు కేటాయించలేదని బండాప్రకాష్ నైతిక బాధ్యత వహిస్తూ శాసనమండలికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ముదిరాజు జాతి ప్రజలకు ఎలాంటి మేలు చేయకపోగా బీసీ డిఏ మార్చిన జీవో నెంబర్ 15 సుప్రీంకోర్టులో ఉండగా ఐదు పర్యాయాలు కూడా ముదిరాజుల స్థితిగతులపై కులగణన చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల ఓటర్లుగా ఉన్న ముదిరాజ్ ఓటర్లకు దామాషా ప్రకారం ఎన్ని ఎమ్మెల్సీలు, ఎన్ని కార్పొరేషన్ల చైర్మన్లు, ఎన్ని జిల్లా పరిషత్‌లు ఎన్ని, జిల్లాలకు పార్టీ అధ్యక్షులుగా నియమించారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు పుట్ట రమేష్, దోమకొండ మాజీ సంఘం అధ్యక్షుడు నాగారపు రాములు, యువసేన రాష్ట్ర కార్యదర్శి సార్లరాజు, నాయకులు ఆశ బోయిన శ్రీనివాస్, లక్ష్మీపతి సంజీవ్, పెంటయ్య, సిద్దయ్య, సిద్ధ రాములు, చెప్పాల పెంటయ్య, తిమ్మక్కపల్లి రాజు, బండారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం

నవతెలంగాణ-బోధన్

బోధన్, సాలూరా మండలాల బూత్ స్థాయి కమిటీ సన్నాహక సమావేశాన్ని బోధన్ పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధి, సీనియర్ నాయకులు గంగాశంకర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించే వ్యూహాలు అమలు చేయాలని, అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు సహా ఇతర హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు క్షేత్రస్థాయిలో ప్రచారానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలు, ప్రచార సమావేశాలు వంటివి సోషల్ మీడియాలో వెంటనే అప్లోడ్ చేసేలా ప్రతి ఒక్కరూ అలెర్ట్‌గా ఉండాలని సూచించారు. బూత్‌ల వారీగా కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు కాంగ్రెస్ హామీలు, పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. మాజీ జడ్పీటీసీ శారదా, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సాలూరా మండల అధ్యక్షులు రవి, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటే రాజు, సాలూరా మండల అధ్యక్షులు అశోక్, అనిల్‌కుమార్, అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కో ఆప్షన్ మెంబర్

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ కో ఆప్షన్ మెంబర్, మాజీ ఉపసర్పంచ్ అల్తాఫ్ ఆదివారం బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు సరైన నిధులు ఇవ్వలేదని తెలిపారు.

గడపగడపకూ బీఆర్ఎస్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ అలీ పాషా, బబ్లూ, గంగారెడ్డి, వసంతం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరుతూ దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, భారీ మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్, సర్పంచ్ అంజలి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సారి కాంగ్రెస్‌కు అధికారం పక్కా

- కాంగ్రెస్‌లో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు
- భారీగా చేరికలు
- కండువావేసి అహ్వానించిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి


మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్‌లో ఎలాంటి బేదాభిప్రాయాలు లేవని, అందరు కలిసికట్టుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తారని, రాష్ట్రంలో ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అనిమాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రభంజనం తీస్తుందని ప్రజలు తమంతట తామే వేలాదిగా వచ్చి చేరుతున్నారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములపైనే మొట్టమొదటి సంతకం చేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నియోజకవర్గంలోని పలురాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలను ప్రకటించిందని, వాటి అమలు లో విఫలం చెందిందని, రాష్ట్రంలో ఇప్పటికీ రైతులకు రుణమాఫీ చేయని పరిస్థితి దాపురించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతన్నలకు రెండులక్షల రుణమాఫి చేసి చూపుతామని, 24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధులు వితంతువులు, బీడీ కార్మికులకు పెన్షన్ 4వేల పేన్షన్ అందజేస్తామని, వీటిలో ఎలాంటి అనుమానం అవసరం లేదని అన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం, వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ లో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేసి తీరుతా మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రైతులు, ప్రజలు దగా పడ్డారని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి పూర్వ వైభవం తెస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు పూర్తి సబ్సిడీతో సహాయం, రెండు లక్షల ఉద్యోగాలు అందజేస్తామని, ఆరోగ్య శ్రీ పథకంలో 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేస్తామన్నారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, ముళ్ళంగి ఎంపిటిసి నర్సయ్య, ఇందల్ వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, యాదగిరి, మాజీ కో ఆప్షన్ శ్యాం సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యువ రచయిత్రుల సమ్మేళనంలో వక్తగా వైష్ణవి


వైష్ణవిని సన్మానిస్తున్న అతిథులు

నవతెలంగాణ-ఏర్గట్ల

తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారి అధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగిన యువ రచయిత్రుల సమ్మేళనంలో తడపాకల్ గ్రామానికి చెందిన యువ రచయిత్రి వైష్ణవి వక్తగా పాల్గొని అందరి మన్ననలు పొందిందని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ ఆదివారం తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు కథలు, కవితలు ఎలా రాయాలి, అందులో పాటించవలసిన నియమాలు మొదలైన అంశాల గురించి మాట్లాడారు. సాహిత్య పరమైన అంశాలను తాను ఎలా సాధించగలిగినానో ఇప్పటివరకు ఎన్ని పుస్తకాలను తాను ఆవిష్కరించ గలిగానో విద్యార్థులకు వివరించినట్టు తెలిపారు. అనంతరం వైష్ణవిని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,కార్యదర్శి చెన్నయ్య సన్మానించినట్లు ప్రవీణ్ శర్మ తెలిపారు.

యంచ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్


రికార్డులు తనిఖీ చేస్తున్న ఎన్నికల అబ్జర్వర్

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ చెక్ పోస్టును ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తానియా సింగ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేస్తున్న రికార్డులను పరిశీలించారు. రెండు వైపులా నుండి వచ్చే వాహనాలను తనిఖీలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల అధికారి సాజిద్ అలీ, ఎస్సై యాదగిరి గౌడ్ ఉన్నారు.

బీఎల్ఎఫ్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేత్రి రాజశేఖర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బహుజన బిడ్డ బీఎల్ఎఫ్, బీసీపీ పీఆర్పీఎస్, వర్కర్స్ పార్టీలు బలపర్చిన ఎంసిపిఐ (యు) అభ్యర్థి మేత్రి రాజశేఖర్‌కు ఎంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ బీ-ఫార్మ్ అందచేశారు. అనంతరం ఎంసిపిఐ (యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మ్యానిఫెస్టోల పోటీ జరుగుతుందని అన్నారు. కులం, మతం పేరుతో, డబ్బు , మందు పేరుతో అనేక రకాల హామీలతో ప్రజలను ప్రలోభాలు పెట్టె విధంగా కుళ్లు రాజకీయాలు చేయడం అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిది అని అన్నారు. మేత్రి రాజశేఖర్ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి , జిల్లా కమిటీ నాయకులు టీ.సంగీత , ఎం. అనిల్, రాం మూర్తి , ఎండీ మోసిన్, గోపాల్ ,శివ తదితరులు పాలుగొన్నారు.

మంత్రి కాన్వాయ్‌ని తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఆదివారం మండలంలోని జానకంపేట వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా అటుగా వచ్చిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాలు ను తనిఖీ చేశారు. ఎస్సై వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక

నవతెలంగాణ-మోపాల్

మండలకేంద్రంలోని బిజెపి పార్టీకి చెందిన దాదాపు 50 మంది యువకులు జడ్పిటిసి కమల నరేష్ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. యువకులు రాజకీయాల్లోకి రావాలని, మీకందరికీ సరైన ప్రోత్సాహం కేవలం బారాస పార్టీలో లభిస్తుందని, ఇది పార్టీ కాదు.. ఇది మీ కుటుంబంలాగా భావించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో మీ అందరి సహకారం కావాలని ఈసారి హ్యాట్రిక్ విజయం అందించాలని ఆయన కోరారు. అలాగే మన రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చి దిద్దుదామని ఆయన తెలిపారు. అలాగే జడ్పిటిసి నరేష్ మాట్లాడుతూ..యూత్ అని రంగాల్లో ఉండాలని ఆయనే పదే పదే అంటూ ఉంటారని చెప్పారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా కన్నీరం, శ్రీనివాసరావు, సిద్ధార్థ, ముత్యం రెడ్డి, శ్రవణ్, నిమ్మల మోహన్ రెడ్డి, ఉమాపతిరావు, నాయకులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తు ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిజామాబాద్‌లో కామర్స్ సబ్జెక్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిచ్‌పల్లిలో జూలాజి, తెలుగు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్, కామర్స్, బోటని, కెమిస్ట్రీ సబ్జెక్టులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన్‌లో కామర్స్ సబ్జెక్టునకు అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిచ్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాంమోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిజిలో 55శాతం మార్కులు (ఎస్సీ,ఎస్టీ - 50శాతం) ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. నెట్,సెట్ /ఎస్ఎల్ ఈటి/ పిహెచ్‌డి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, బోధనానుభవం కలిగిన అభ్యర్థులు సర్వీస్ సర్టిఫికెట్‌ను జత చేయాలని వివరించారు. ఈనెల 8న గిరిరాజ్ కళాశాలలో డెమో, ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను జత చేసి గిరిరాజ్ కళాశాలలో 7వరకు అందచేయవచ్చని తెలిపారు.

సర్పంచ్ దంపతుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కొనసముందర్‌లో సర్పంచ్ ఇంద్రాల రూప రాజేందర్ దంపతులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాల్కొండ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే ప్రశాంత్ రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. బషీరాబాద్ గ్రామంలో నేల రమేష్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 135లో ఇంటింటి ప్రచారం చేశారు. హాస కొత్తూర్ లో 130వ బూత్,మారుతి నగర్ కాలనీలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర ఆధ్వర్యంలో ఇంటింటా మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు

పతుల కోసం సతుల ప్రచారం


ప్రచారం చేస్తున్న జీవన్‌రెడ్డి సతీమణి రజిత

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల వాతావరణం వేడెక్కి ప్రచారాన్ని జోరుగా ఉధృతం చేస్తున్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ప్రచారాన్ని నిర్వహించగా పతుల కోసం వారి సతీమణులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. బీఆర్ఎస్ నుండి ఆశన్న గారి జీవన్‌రెడ్డి భార్య రజిత రెడ్డి, కాంగ్రెస్ నుండి వినయ్ రెడ్డి భార్య అనన్య రెడ్డి, బీజెపి నుండి పైడి రాకేష్ రెడ్డి భార్య రేవతి రెడ్డి పట్టణంలోని పలు వార్డులు, గ్రామాల్లో ఆదివారం ప్రచారాన్ని నిర్వహించారు

సునీల్ రెడ్డి గెలుపు కోరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- పీసీసీ అధికారి ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్


మాట్లాడుతున్న వేణుగోపాల్ యాదవ్

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి విజయం ఖాయం అని పీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం ముప్కాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు గ్యారంటీలతో పార్టీకి ప్రజల నుంచి భారీ స్పందన వస్తుండడంతో బీఆర్ఎస్ నాయకుల్లో భయం పుట్టుకొచ్చి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్న వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ముందు అనేక సంక్షేమ పథకాలు తెచ్చిన అవి ఆచారణకు నోచుకోలేదని గుర్తుచేశారు. బాల్కొండ ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ కార్యదర్శి జైడి రవి, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ కిషన్ ఖేత్ బద్దం సాగర్ రెడ్డి, సాజిద్, ఏలేటి రాములు, ఆరేపల్లి లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, రాజేశ్వర్ గౌడ్, మల్లారెడ్డి, విజయ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దొరల పాలనకు చరమ గీతం పాడాలి

- బీఎస్‌పీ జిల్లా మహిళా కన్వీనర్ అరుణ జ్యోతి

నవతెలంగాణ-ఆర్మూర్

నేడు తెలంగాణలో దొరల పాలన కొనసాగుతుందని, దానికి చరమ గీతం పాడాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ జ్యోతి అన్నారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఎస్‌పి అభ్యర్థి గండికోట రాజన్నను గెలిపించాలని కోరారు. జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్, కామారెడ్డిలలో బీఎస్పీ అత్యధిక మెజారిటీతో గెలిచి తీరుతామని అన్నారు. నేడు ఎస్సీ, ఎస్టీ మహిళలు చాలా వెనుకబడి ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, అన్ని పార్టీల వారు ఒకటేనని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు రాజన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ బీమా.. ఓ మానవీయ పథకం

- కాంగ్రెస్ మాయమశ్చీంద్ర మాటలు నమ్మి మోసపోవద్దు
- వేల్పూర్ మండలంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం
- బోనాలు, వలగొడుగులతో బ్రహ్మరథం పట్టిన గ్రామాలు


ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మానవీయ కోణంలో కేసీఆర్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టనున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలన్నీ మాయమశ్చీంద్ర మాటలనేనని అవి విని మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ, కొత్తపల్లి, వాడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లో వలగొడుగులతో, బోనాలతో రైతులు, మహిళలు, గ్రామప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ ఉట్టి మాటలేనని, దానికి నిదర్శనం కర్ణాటకలో మోసపోయిన ప్రజలేనని అన్నారు. కర్ణాటకలో గెలిస్తే ఏడు గంటల కరెంటును పది గంటలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఉన్న ఏడు గంటల్లో ఐదు గంటలు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. పొద్దున, రాత్రి కరెంటు ఇస్తూ మళ్లీ పాతరోజులను కాంగ్రెస్ పార్టీ గుర్తు చేస్తున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అప్పుడెందుకు ఈ పథకాలన్నీ అమలు చేయలేకపోయాయని ప్రశ్నించారు. దేశంలో మరో నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అక్కడ తెలంగాణలో లాగా ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ, పంట పెట్టుబడికి రైతుబంధు, దురదృష్టావశాత్తు రైతు మరణిస్తే రైతుబీమా లాంటి పథకాలు లేవన్నారు. గ్యాస్ ధర ఎంత పెంచినా కేసీఆర్ మాత్రం నాలుగు వందలకే సిలిండర్ ఇప్పించి మిగిలిన భారాన్ని భరిస్తాడని అన్నారు. భూమి లేని వారింట్లో కూడా కుటుంబ పెద్ద మరణిస్తే బీమా కింద ఐదు లక్షల రూపాయలిచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకుంటారన్నారు. మళ్లీ మన ప్రభుత్వం రాగానే రేషన్ కార్డుపై సన్నబియ్యం అంది స్తామని, ఎన్నికలకు కాగానే 3 వేలకు పెంచి ప్రతీ ఏడాది ఐదు వందల చొప్పున పెంచుతూ ఐదు వేల పింఛన్ అంది స్తారని వివరించారు. రైతు బంధును వెంటనే పన్నెండు వేల రూపాయలకు పెంచి క్రమంగా ఐదేండ్లలో పదహారు వేలకు పెంచి ఇస్తారని అన్నారు. కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన వారికి కూడా బీడి పింఛన్ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవిస్తే ఒప్పుకున్నారని తెలిపారు. కొత్తపల్లి మీదుగా, చింతలూరు మీదుగా డబుల్ రోడ్డు వేయించానని, వాగుల్లో చెక్ డ్యాంలు నిర్మించానని మంత్రి గుర్తు చేశారు. పచ్చలనడ్కుడలో మాట్లాడుతూ.. చెరువుల్లో నీళ్ల లేక పంటలు పండడం లేద ని గ్రామస్తుల బాధపడితే సైకిల్ మోటర్‌పై వెళ్లి చెరువులను, పంట పొలాలను పరిశీలించానని గుర్తు చేశారు. పరిష్కారం కోసం చింతలూరు దగ్గర వాగులో చెక్‌డ్యాం నిర్మించి గేటు ఏర్పాటు చేసి వాగులో వరద పచ్చలనడ్కుడ చెరువులోకి వచ్చేలా చేశానన్నారు. దీంతో చెరువులోకి ఇప్పిటికీ నీళ్ల వస్తూ నీటితో కళకళలాడుతున్నదన్నారు. చెరువు ఆయకట్టు కాకుండా వాగు ఆయకట్టు రైతులకు కూడా సాగునీటి ఇబ్బందిని తీర్చేందుకు పచ్చలనడ్కుడ పైవైపు ఒక చెక్‌డ్యాం, కిందివైపు మరొక చెక్ డ్యాం నిర్మించామని, దీంతో గ్రామంలో సాగునీటికి ఢోకా లేకుండా పోయి.. రెండు, మూడు పంట లు పండిస్తున్నారని గుర్తు చేశారు. ప్యాకేజీ 21తో ఎస్సారెస్పీకి దూరంగా ఉన్న వేల్పూర్, భీమ్‌గల్ మండలం, మోర్తాడ్, కమ్మర్‌పల్లి గ్రామాలకు సాగునీటి ఇబ్బందులు తీరిపోతాయ న్నారు. గరీబులకు మేలు చేయని ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వ మని దుయ్యబట్టారు. వాడి, కొత్తపల్లి గ్రామానికి కలిపి సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు మాటిచ్చారు. డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు


రేవంత్ రెడ్డిని కలిసిన గోర్త రాజేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో ఆదివారం జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. గోర్త రాజేందర్ ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో భరోసా ఇచ్చి పార్టీనీ పటిష్టం పరచడానికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలలో చురుకైన కష్టపడే మనస్తత్వం ఉన్న రాజేందర్‌కు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. వినయ్ కుమార్ రెడ్డిని గెలిపించుకు రావాల్సిందిగా సూచించారు. రాజేందర్ స్పందిస్తూ నియోజకవర్గంలో ఉన్న బీసీ లతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఆర్మూర్ గడ్డ మీద కాంగ్రెస్ పార్టి జెండాను ఎగురవేస్తాం అని చెప్పారు. ఆయన వెంట బాల్కొండ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సూత్రాల మహేష్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు వారి మిత్ర బృందానికి ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీ నాయకులు సుబ్బు, గున్నాల రాకేష్, కున్నాల దత్తు, గున్నాల రవి మరో 350మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అలుపు లేకుండా శ్రమించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్టాపల్లిలో ఘనంగా ఊర పండుగ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని మిట్టాపల్లి గ్రామంలో ఊర పండగ ను గ్రామస్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం, బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ దేవతలను ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు గ్రామ శివారులోని అటవీ ప్రాంతానికి వనభోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ తేలు గణేష్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఉపసర్పంచ్ సరస్వతి కిషన్, మాజీ సర్పంచ్ బిల్ల రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒడ్డెం నర్సయ్య, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వేముల


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమర్‌పల్లి

ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్న జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వేల్పూరు మండల అంక్సాపూర్ ఎంపీటీసీ పడగల (బీజేపి)రవి, భీంగల్ పట్టణంకు చెందిన బిజెపి నాయకుడు మహేష్ ఆధ్వర్యంలోఏర్గట్ల మండలం తడపాకల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు మాజీ దేవాదాయ శాఖ చైర్మన్ ఇప్ప గంగారెడ్డి, తాళ్ల రాంపూర్ సొసైటీ డైరెక్టర్ సాయిరాం, బిజెపి సీనియర్ నాయకులు చిన్నుల శ్రీధర్, దాసరి సాగర్ అనుచరులు బిఆర్ఎస్‌లో చేరారు. సుమారు 100 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

గడప గడపకు సంక్షేమం కొనసాగలంటే కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. వినాయక మున్నూరుకాపు సంఘంలో ఏడు మున్నూరుకాపు సంఘాల సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలోని ప్రతి మున్నూరుకాపు సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం నిధులు మంజురు చేశామన్నారు. మున్నూరు కాపులకు రాజకీయాల్లో వివిధ పదవుల్లో నియమించామమని తెలిపారు. రోడ్లు, డ్రయినేజీలు, ఐటీహబ్, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుచేశామన్నారు. నగరంలో అర్హులైన వారికి 40 వేయిల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మీలిస్తున్నామని, అధికారంలోకి వచ్చిన వెంటనే 400 రూపాయలకే వంటగ్యాస్, అన్న పూర్ణ పథకం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మీ పథకం కింద నిరు పేద మహిళలకు 3000 జీవన భృతి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, సూదం రవి చందర్, కోఅప్షన్ సభ్యులు దారం సాయిలు, కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,ఆకుల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు


ఏకగ్రీవ తీర్మాణం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రానికి చెందిన ఎస్సి మాదిగ,మేదరి కుల సంఘాలకు చెందిన సభ్యులు రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బీఆర్ఎస్ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఏకగ్రీవ తీర్మాన పత్రాలను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేంధర్ రెడ్డికి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,ఎంపీటీసీ జక్కని మధు సూధన్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గుల్లే గంగాధర్, కూశ లింబాద్రి, గన్నారపు రాజేశ్వర్, అట్ల పోచయ్య, లక్కం నర్సయ్య, పస్క సురేష్, అమృత్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: నడ్కుడ ఆటో యూనియన్, మోర్తాడ్ మండలం దొన్కల్, ధర్మోర, షెట్పల్లి, రెంజర్ల 60 కుటుంబాల ఆటో యూనియన్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. సంబధిత తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఏకగ్రీవ తీర్మానం అందజేస్తున్న ఆటో యూనియన్లు

c m y k

9న బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ ఈ నెల 9 న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న రూరల్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. కొన్ని రోజులుగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు చెందిన కుల సంఘాల సభ్యులతో ఇప్పటికే బాజిరెడ్డి గోవర్ధన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముడు రోజుల నుండి నియోజకవర్గం లో విసృతంగా ప్రచారం చేపట్టారు. దానికి గాను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు దర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి జగన్ మోహన్ గ్రామాలలో ప్రచార భాద్యతలు చేపడుతున్నారు. నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ఇంటింటికీ తిరుగు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేయాలని కోరుతున్నారు.

గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తా

- మొదటి సంతకం ఆరు గ్యారంటీలపైనే..
- కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన డిసిసిబి డైరెక్టర్, ఇతరులు



కాంగ్రెస్ పార్టీలో చేరిన డిసిసిబి డైరెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రానున్న శాసన సభ ఎన్నికల్లో తనను గెలిపిస్తే తాను నిస్వార్థంగా ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, ఒక సారి అవకాశం ఇచ్చి చూడాలని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్. రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి లో ప్రచారం నిర్వహించిన అనంతరం ముదిరాజ్ కళ్యాణ మండపం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటి కార్డ్ లను ప్రమాణ స్వీకారం రోజు మొదటి సంతకం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంకోసం పనిచేసిన తనకు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం వస్తుందని నమ్మిన పార్టీ టికెట్టు ఇవ్వలేదని అన్నారు. అయినా అప్పుడు పార్టీ టికెట్టు ఇచ్చిన వ్యక్తిని గెలిపించడానికి కష్టపడ్డానన్నారు. ఎమ్మెల్సీ పదివి పోతుందని తెలిసి ప్రజల అభిప్రాయం కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. 2018లో కాంగ్రెస్ తరపున పోటీ చేశానని, అప్పట్లో ఓడి పోయినా పార్టీని ప్రజలను నమ్ముకొని పని చేశాని అన్నారు. ఇతరుల ప్రభావాలను లోనుకాకుండా తనను గెలిపించాలని కోరారు. ఎన్నికల వరకు నిద్రపోకుండా పనిచేయాలని కోరారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సులో ఫ్రీగా ప్రయాణించవచ్చని, ఇదే కాకుండా పెన్షన్, రెండు లక్షల రూపాయల రూణ మాఫీ, 5లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 200 వరకు నివాస గృహాలకు కరెంట్ ఫ్రీ తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. సమావేశంలో నిజామాబాద్ డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్‌తోపాటు గ్రామం నుండి బీఆర్ఎస్, బిజెపిల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సాదరణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆశిష్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

సేవ చేసే అవకాశం ఇవ్వండి

కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యేగా తనను గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి కోరారు. పట్టణంలోని మామిడిపల్లి 8, 9, 24 వార్డులలో ఆదివారం ఎన్నికల విజయభేరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, స్థానికులు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షలు వరకు ఉచిత వైద్యం అందిస్తామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, పంట పెట్టుబడి సహాయం, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో నెలకు నెలకు 2500 జమ చేస్తామని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మార చంద్రమోహన్, కోల వెంకటేష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8న దళితుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నందిపేట్



మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ రాజన్న

ఈనెల 8న నిర్వహించే ఉమ్మడి నందిపేట్ మండల దళిత ఆత్మీయ సమ్మేళనానికి దళిత ప్రజాలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఎస్సి మండల ఫంక్షన్ హల్ కమిటీ చైర్మన్ వెల్మల్ రాజన్న తెలిపారు. ఆదివారం ఆయన రైతు ఫారం గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సహకారంతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫంక్షన్‌హాల్ కట్టుకునేందుకు ఎమ్మెల్యే తన స్వంత నిధులు రూ. కోటితో పాటు ఎకరంన్నర భూమి ఇచ్చాడని అన్నారు. తమ వర్గానికి చెందిన వారు ఎవరు పెళ్లి చేసుకున్న ఉపయోగ పడేలా రైతు ఫారం గ్రామంలో అద్భుతంగా దళితులకు కల్యాణ మండపం నిర్మించాడన్నారు. దీనికి దళిత సమాజమంత ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యేతో దళిత నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. దళిత ప్రజలంతా తరలిరావాలని ఆయన కోరారు.

బీసీని సీఎం చేస్తామంటే నమ్ముతామా..?

- రూరల్లో అభివృద్ధి చేశాం
- మూడవసారి బాజిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం
- జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బిసి నాయకుడిని తొలగించిన పార్టీ ,బిసి ని ముఖ్యమంత్రిని చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ అన్నారు. ఆదివారం అయన మండలంలోని దుబ్బాక, రామడుగు, గోవింద్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఆయా గ్రామాల్లోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 200 వందల మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బడా జూటా పార్టీ అని, ఆపార్టీకి రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉండి ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులంతా గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవారేనని, కొత్తవారేమి కాదని అన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వ్యక్తి పై వీళ్లు అసలు పోటీయే కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన భూపతి రెడ్డి చేతకాక పదవిని వదిలేసి పారి పోయిన వ్యక్తి ఒకరైతే ,తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే వ్యక్తి కులాచారి దినేష్ అనే వ్యక్తి మరొకరిని విమర్శించారు. రాష్ట్రంలోని అత్యంత పెద్ద నియోజక వర్గమైన రూరల్‌లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ, అభివృద్ధి చేసిన వ్యక్తి బాజిరెడ్డి అని అన్నారు. అభివృద్ధిని చూసి, అభివృద్ధి చేసిన వ్యక్తికి ఓటు వెయ్యాలని కోరారు. బాజిరెడ్డికి అత్యధిక మెజారితో గెలిపించుకొని హ్యాట్రిక్ సాధించుకుంటే మంత్రిగా తప్పకుండ అవకాశం వస్తుందని తెలిపారు. రామడుగు గ్రామం మండలంగా మారిందని, రానున్న రోజుల్లో శిథిలావసధకు చేరిన బ్రిడ్జిని నూతనంగా నిర్మించుకునే అవకాశం ఉందని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు నిర్మించుకునే అవసరం ఉందని తెలిపారు. యువత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ,చేపట్టనున్న పథకాలను ప్రజలకు ఇంటింటికి తెలియజేస్తూ ఒక సైనికునిగా పని చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్,వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి,సొసైటీ చేర్మెన్ మల్లికార్జున్ రెడ్డి, నల్ల హన్మంత్ రెడ్డి,సర్పంచులు శిరసు వెంకటేష్, ఆర్మూర్ పెద్ద బాలరాజ్, రంజిత్, అజయ్, రమేష్ గౌడ్, సాయి కుమార్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్, ఆయా సంఘాల ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి 300 మంది చేరిక



సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరిన పలువురు

నవతెలంగాణ-మెండోరా

మండలంలోని వెల్కటూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ చైర్మన్ సోమ గంగారెడ్డి, షేక్ హుస్సేన్, ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ బద్దం శ్రీనివాస్, లింబన్న, తదితరులకు ముత్యాల సునీల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సునీల్ రెడ్డి గెలుపు ఖాయమని, ఆయన గెలుపులో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుద్వాన్‌పూర్‌లో వైద్య శిబిరం



కుద్వాన్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నందిపేట్

నందిపెట్ మండలం కుద్వాన్‌పూర్ గ్రామంలో శైలజా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి మహిళలనుంచి మంచి స్పందన లభించిందని ఆస్పత్రి ఎండీ కైఫ్ తెలిపారు. వైద్యశిబిరంలో మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలతోపాటు, బిపి, కల్పోస్కోపి స్కానింగ్ తీయబడటం జరిగిందన్నారు. గర్భిణీ సమయంలో మహిళలు తీసుకునే ఆహారం, ఆరోగ్య సమస్యలు రాకుండా పరిశుభ్రతపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళలకు వైద్యురాలు శైలజా వెల్లడించారు. తమ గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామ ముస్లిం కమిటీ ఆసుపత్రి యాజమాన్యాన్ని సన్మానించారు. శైలజా హాస్పిటల్ వైద్యులు మహమూద్ గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు జావేద్, మౌలానా ఫిరోజ్ సహబ్, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీస్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

గ్యాస్ ఏజెన్సీస్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్‌లో భారత్ గ్యాస్ కార్మికులు చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువా వేసి సాధారంగా ఏఐటీయూసీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీస్‌లో పనిచేసే డెలివరీ బాయ్స్. హమాలీలు, ఇతర కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు నిర్ణయించిన డెలివరీ చార్జీలను ఏజెన్సీల యాజమాన్యాలు ఇవ్వకుండా ప్రజల దగ్గర వసూలు చేసుకోమని కార్మికులను అడుక్కునే వారిలాగా తయారు చేశారని అన్నారు. కార్మికుడు గ్యాస్ సిలిండర్ను గోదాం నుండి కస్టమర్ ఇంటికి డెలివరీ చేస్తే73 రూపాయలు చెల్లించాల్సి ఉన్నా యాజమాన్యాలు ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని అన్నారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యుటి ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిన్నెల హనుమాన్లు, యూనియన్ అధ్యక్షులు సాయన్న, కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు బాల్ లింగం, రవీందర్, మనోజ్, గౌస్, తిరుపతి, రాజు, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓమయ్య

అవినీతి కేసీఆర్, ఫాసిస్టు మోడీ పాలనను ఓడించండి

- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక
- నగర వాసులతో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించండని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర ఆదివారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. పాలిటెక్నిక్ గ్రౌండ్లో మార్నింగ్ వాక్ చేస్తున్న నగరవాసులతో గ్రూప్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం నెహ్రూ పార్క్ చౌరస్తాలో, ఆ తర్వాత రైల్వే స్టేషన్ ముందు గ్రూప్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిఎస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆకునూరి మురళి ఐఏఎస్, హెచ్సియు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నాలుగున్నర కోట్లతెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు కార్పొరేట్లకు జేబులు నింపుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, రైతు కూలీల బతుకులు అధ్వానంగా మారాయన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను వమ్ము చేసిన నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 15 లక్షలు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. కానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 16లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. ప్రజల మధ్య కులమత బేధాలు రెచ్చగొట్టే విధానాలు అమలు చేస్తూ, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. మోడీ విధానాలను 9 ఏళ్లగా కేసీఆర్ సమర్థిస్తూ వచ్చారన్నారు. వీరికి మతతత్వ ఎంఐఎం పార్టీ మద్దతిస్తుందన్నారు. ఈ మూడు పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ ఓట్లు, సీట్ల రాజకీయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త నైనాల గోవర్ధన్ సీపీఐ(ఎం.ఎల్) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి వి.ప్రభాకర్, రాష్ట్ర నాయకులు ఎం.హన్మేష్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు పి.రామకృష్ణ, సిఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జమాతే ఇస్లాం జిల్లా బాధ్యులు షేక్ హుస్సేన్, జహీరొద్దిన్ అబ్దుల్ అజీజ్, వివిధ సంఘాల నాయకులు ఎం.వెంకన్న, దేవారం, మల్లేష్, సాయగౌడ్, సంధ్యారాణి, గంగమల్లు, గంగారం, అశుర్, కిరణ్, జైత్రామ్, సాయిబాబా, లలిత, అమూల్య పాల్గొన్నారు.

గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

- బాల్కొండలో కాంగ్రెస్‌దే గెలుపు
- కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం వేల్పూర్ మండలం కుకునూరు, కోమన్ పల్లి, వెంకటాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారు ఈరోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరా నికి 12వేలు అందిస్తామని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4వేలు అందిస్తామని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు.ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం మరియు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు.బిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

పొలందారికోసం ఘర్షణ

- గొడవలకు కారకులపై కేసు నమోదు
- అయినా ధాన్యాన్ని కోసుకెళ్లిన వైనం
- న్యాయం చేయాలంటున్న బాధితుడు

నవతెలంగాణ-ధర్పల్లి

పొలం దారి విషయం మండల కేంద్రంలోని రెండు కుటుంబాల్లో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేలా తయారయింది. దీనంతటికీ కారణం ఇరు కుటుంబాలకు చెందిన పొలాలు ఒకే చోట ఉండటం, పొలాలకు వెళ్లే రహదారి కొరకు తరచూ వివాదాలు జరుగుతున్నాయి. మండలకేంద్రంలోని 195 సర్వే నెంబర్ భూమిలో గల అదే గ్రామానికి చెందిన ఎడ్ల శ్యాంసుందర్, పూసిన భాస్కర్ లకు వ్యవసాయభూమి ఉంది. వారి పెద్దల నాటినుండి పొలాలకు వెళ్లేందుకు దారి ఉంది.అది ఇప్పుడు శామ్ సుందర్ కుటుంబం భాస్కర్‌కు నడవద్దని ఆంక్షలు విధిస్తు తరచూ గొడవలు సృష్టిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఇందులోభాగంగానే గతనెల భాస్కర్ అనే రైతు నడవ వద్దంటూ దారిలో అడ్డంగా శామ్ రాళ్లను పాతి వైరు చుట్టారు. ఇది చాలదంటు భాస్కర్ ఎలాగో ఇప్పుడు వస్తాడని, ఎలా వారి పొలానికి వెళ్తాడని, శ్యామ్ సుందర్, ఆయన భార్య, మరదలు అక్కడే ఉన్నారు. ఎప్పటిలాగే వెళ్లిన భాస్కర్ అడ్డంగా ఉన్న రాళ్లను గమనించి వారిని అడుగగా దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు గతనెల 9న ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు విచారణ చేసి ఇరువురికి గతంలో పొలం అమ్మిన వ్యక్తిని విచారించారు. నాటి నుండి నడవడానికి తోవ ఉందని తెలుపడంతో కారకులైన వారిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. గొడవ ఇంతటితో ఆగకుండా శామ్ సుందర్ కుటుంబం రెండు రోజులక్రితం ఏకంగా పూసిన భాస్కర్ కోతకు వచ్చిన వరిని కోపించుకొని తీసుకెళ్లినట్లు బాధితుడు మళ్లి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. పొలం కోసిన వ్యక్తి ఎవరని బాధితుడు విచారణ చేయగా మండల కేంద్రానికి చెందిన మహేందర్ తన హార్వెస్టర్ ద్వారా కోసినట్లు ప్రత్యేక్ష సాక్షులు ఉన్నట్లు బాధితుడు వాపోయాడు. పూర్వీకుల నుండి ఉన్న తోవలో నడిచేందుకు తనకు డబ్బులు అడుగుతున్నారని, తాను ఎందుకివ్వాలి అని అడిగినందుకు తనకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితుడు వాపోతున్నాడు. తన ధాన్యాన్ని ఇప్పించి, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసులను వేడుకుంటున్నాడు. ఈ విషయంపై ఎస్ఐ వంశీ కృష్ణ కు వివరణ కోరగా ఫిర్యాదు వచ్చింది వాస్తవేమే అయినప్పటికీ కుల పెద్దలతో మాట్లాడి వస్తానని బాధితుడు చెప్పినట్టు తెలిపారు.


ఇదే పొలానికి వెళ్లే దారి

స్వేచ్ఛగా ఓటు హక్కును వినయోగించుకోవాలి

- రాఫిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనవర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ డీసీపీలు జయరాం, గిరిరాజ్, ఏసిపి నిజామాబాద్ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో మూడో పట్టణ పోలీస్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ సిఐ నరహరి, సౌత్ రూరల్ సిఐ వెంకటనారాయణ, నార్త్ సిఐ సతీష్ కుమార్ రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్య సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను దృష్టిలో పెట్టుకుని మూడవ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు ఆదివారం నిర్వహించారు. స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికలకోసం మీతో ఉన్నామని ప్రజలలో నమ్మకం కలిగించడం, ప్రజలు నిర్భయంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అడిషనల్ డీసీపీ, ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. కవాతులో మూడో పట్టణ ఎస్సై ప్రవీణ్, ఐదో పట్టణ ఎస్సై అప్పారావు, మాక్లూర్ ఎస్సై సుధీర్ రావు, రూరల్ ఎస్సై మహేష్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-బోధన్

ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, గ్రామ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు ప్రతిరోజు ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దాంతో గ్రామాలు, వీధులు గులాబీ జెండాలతో కోలాహలంగా మారాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బూత్ కమిటీలకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తమ పార్టీ గెలుపుకై దిశ నిర్దేశం చేస్తున్నారు.

రెంజర్లలో బోనాల పండుగ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని రెంజర్ల గ్రామంలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగను నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో గ్రామదేవతలకు గోదావరి నది నుండి తెచ్చిన నీళ్లతో గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా, రైతులు వేసిన పంటలు సుభిక్షంగా ఉండాలని, గ్రామ దేవలతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

అ'పూర్వ' సమ్మేళనం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995- 96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ సమయం లో తమకు బోధించిన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.పదవ తరగతి తర్వాత కొందరు వ్యాపారంలో, వ్యవసాయంలో, ప్రభుత్వ, ప్రైవేట్, ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.ఒకరిని ఒకరు పలుకరిస్తూ యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 27ఎళ్ళ తర్వాత కలుసుకోవడం ఎనలేని అనుభూతి కలిగిందని చెప్పారు. అనంతరం అధ్యాపకులకు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అద్యపకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 పైన వాహనస్త్ర ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి ఆదివారం తెలిపారు. శనివారం రాత్రి సుమారు 2:30 కు జక్రాన్‌పల్లి బ్రిడ్జి దగ్గర హైవే పైన హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైన ఒక వ్యక్తి వయసు 50 నుండి 60 ఉంటుందని, ఈయనకు గుర్తుతెలియని వాహనం ఢీకొందని చెప్పారు. ఆయన నడుము నుండి కాళ్ళ వరకు నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే చనిపోయాడు. కేసు నమోదు చేసినట్టు తెలిపారు. చనిపోయిన వ్యక్తి పసుపు రంగు టీ షర్టు వేసుకుని ఉన్నాడని, ఎవరైనా గుర్తు పడితే జక్రాన్ పల్లి ఎస్ఐ 8712659853 కి తెలుపాలని చెప్పారు.

ఎమ్మెల్యే షకీల్‌ను గెలిపిస్తాం

- కుల సంఘాల నాయకులు
- నేడు కుల సంఘాల గర్జన సభ

నవతెలంగాణ-బోధన్

ఈ అసెంబ్లీ ఎన్నికలలో బోధన్ పాత బస్తీకి చెందిన అన్ని కుల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎమ్మెల్యే షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని బోధన్ పట్టణ కుల సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని గౌడ సంఘంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాయని గత ప్రభుత్వాల కంటే ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, ప్రజల అవసరాలు తీరాయని అన్నారు. అలాగే ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా, అందరికీ అనుకూలంగా ఉందని ఈ మేనిఫేస్టోతోనే మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న కులసంఘాల నాయకులు

నేడు కుల సంఘాల గర్జన..

సోమవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ ఎన్ఎస్ఎఫ్ గ్రౌండ్‌లో అన్ని కుల సంఘాలతో కలిసి కుల సంఘాల గర్జన సభ నిర్వహిస్తున్నట్లు కులసంఘాల ప్రతినిధులు సుదర్శన్‌గౌడ్, బీర్కూర్ బుజ్జి, నక్కలింగారెడ్డి పేర్కొన్నారు. ఈ సభకు ఎమ్మెల్యే షకీల్ ఆమెర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరవుతున్నారని కావున బోధన్ నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారం, వీడీసీ సభ్యులు గుమ్మల అశోక్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు రామకృష్ణ, అబ్బయ్య, కొంద్ర వెంకటి తదితరులు పాల్గొన్నారు.

జనగామలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

బిబిపేట్ మండలంలోని జనగామ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిద్దరాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ పథకాలు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేస్తే పథకాల గురించి వివరించారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, కుమ్మరి సిద్ధ రాములు, ఎస్వీఆర్, బోధస్ సాయికుమార్, మంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉపసర్పంచ్


మదన్‌మోహన్ ఆధ్వర్యంలో పలువురు చేరిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఏలేటి రాజిరెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ ఆయనకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సదాశివనగర్ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇర్షదుద్దీన్, సాకలి సంగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వెల్లుట్లపేట గ్రామస్తులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని వెల్లుట్లపేట్‌కు చెందిన గ్రామస్తులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే జాజాల సురేందర్ నాయకత్వంలో పనిచేస్తామని స్వచ్ఛందంగా వచ్చిన గ్రామస్తులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ స్థానికుడైన ఎమ్మెల్యే జాజాల సురేందర్ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను తీర్చుతు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కొట్టాల బాలాజీ, పటేల్ రవి, కొట్టాల సాయిలు, కొట్టాల బాపు రావ్, కొట్టాల పెద్ద సాయిలు, కర్ణం అంజయ్య, బొల్లు బాపురావు, బొల్లు రాజు, రాజు, సందిలా కిషన్, నిరుడి అమబయ్య, నిరుడి చిన్న చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వెల్లుట్లపేట గ్రామస్తులు

బీఆర్ఎస్‌లో చేరిన 7 వార్డు యువకులు

పట్టణ కేంద్రంలోని 7 వార్డుకు చెందిన యువకులు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే జాజాల సురేందర్ నాయకత్వంలో పనిచేస్తామని స్వచ్ఛందంగా వచ్చిన యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుంపల ప్రమోద్, కుక్కల భాను, మంగలి రాహుల్, కోర్న సాయి, నాగరాజు, సాయిలు తదితరులు చేరారు.

గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు తరపున గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేసి మదన్ మోహన్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మదర్, కామెల్లి బాలరాజ్, కరక్‌వాడి గ్రామ అధ్యక్షుడు ఉమ్మాజీ భాస్కరరావు, నీలరవి, సంజీవ్ కాంతు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

త్వరలో జరగనున్న బోధన్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని, ప్రజల మద్దతు ఇస్తున్నారని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు అన్నారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సూచన మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అటు కేంద్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం కడుతారని ఆయన గుర్తు చేశారు. ఏదిఏమైనా పడితే బోధన్ ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆయన ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు వివరించారు. ఆయన వెంట ఏఆర్‌పి క్యాంప్ మాజీ ఉపసర్పంచ్, నాయిని బలరాం, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

సామాజిక న్యాయమే బీఎల్ఎఫ్ లక్ష్యం

నవతెలంగాణ-కామారెడ్డి

సామాజిక న్యాయమే బిఎల్ఎఫ్ లక్ష్యమని బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు అన్నారు. ఆదివారం కామారెడ్డి నియోజ కవర్గంలోని బిబిపేట మండలంలో ప్రచారం నిర్వహించారు. దీంతో ఆయనకు బీబీపేట మండల నాయకులు పూలమాలలు వేసి ఆహ్వానం పలికారు. మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్యాయం, సామాజిక అభివృద్ధి దిశగా బిఎల్ఎఫ్ ముందుకు సాగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నవాబులు బిబిపేట చెరువును నిర్మించారని, ఇప్పటికీ అందులో పుడిక తీయలేదన్నారు. గోదావరి జలాలను రప్పించి కామారెడ్డి నియోజకవర్గాన్ని సశ్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు. దోమకొండ నియోజకవర్గం చేయడం, దోమకొండలో డిగ్రీ కాలేజీలు ఏర్పాటుపై కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. గోదావరి జలాలు వస్తే బేబీపేట చెరువు ఎప్పుడు నిండి కళకళలాడుతూ ఉంటుందన్నారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గం నుండి ముగ్గురు పెట్టబడుదారులు, అగ్రవర్ణాల వారు పోటీ చేస్తున్నారని వారి మధ్యలో పేద, బీడీ కార్మిక వర్గానికి చెందిన కార్మిక నాయకుని పోటీ చేస్తున్నానని దీని ప్రజలు దృష్టిలో ఉంచుకొని మన ఓట్లు మనమే వేసుకొని సామాజిక న్యాయం దిశగా కొనసాగుదామని అన్నారు. దామాషా పద్ధతిలో మనమెంతో మనకన్నీ సీట్లు కావాలన్నారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే, అభ్యర్థి సిద్ధిరాములు సతీమణి సిరిగాద సబిత తదితరులు పాల్గొన్నారు.


పూలమాలలు వేసి ఆహ్వానిస్తున్న బీబీపేట మండల నాయకులు

ఆటపాటలతో కళాకారుల హోరు


ఆటపాటలతో అలరిస్తున్న కళాకారులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో బీఆర్ఎస్ పార్టీ బోధన్ నియోజకవర్గ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కళాకారుల బృందం ఆటపాటల నృత్యాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. ఎడపల్లి మండలంలో కళాకారుల బృందం విస్తృతంగా పర్యటిస్తూ ప్రధాన వీధులలో కళాకారులు ఆటపాటలతో నృత్యాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

అరుణతార నామినేషన్ దాఖలుకు హాజరుకానున్న డీకే

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుమారి అరుణాతార తమ నామినేషన్ పత్రాన్ని ఈనెల 6న సోమవారం 10 గంటలకు దాఖలు చేయనున్నట్టు ప్రకటించారు. బిజెపి అభ్యర్థిగా అరుణాతారా నామినేషన్ దాఖలకు ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. నామినేషన్ దాఖల కోసం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

c
m
y
k

ఖండ్‌గాం చెక్‌పోస్ట్ తనిఖీ



పోలీసులతో మాట్లాడుతున్న తానియాసింగ్

నవతెలంగాణ-బోధన్/రెంజల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు ఐఏఎస్ అధికారిణి తానియాసింగ్ బోధన్ మండలం ఖండ్‌గాం సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు సీజ్ చేసిన డబ్బులు ఎంత వరకు పట్టుకున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాలను పకడ్బందీగా తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా నగదు తరలిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. ఆమె వెంట బోధన్ తహశీల్దార్ గంగాధర్, జిల్లా వ్యయ పరిశీలకులు నోడల్ అధికారి, రూరల్ ఎస్ఐ నాగనాథ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

రెంజల్ : మండలంలోని కందకుర్తి అంతరాష్ట్ర చెక్పోస్టును ఎన్నికల అకౌంటెంట్ అబ్జర్వర్ తానియాసింగ్ ఐఏఎస్ సందర్శించారు. చెక్పోస్ట్ వద్ద తనిఖీ చేసిన రిజిస్టర్‌ను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ రామచందర్, రెంజల్ ఎస్సై ఉదయ్ కుమార్, చెక్‌పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి కోత కష్టాలు

- రేట్లు పెంచిన హార్వెస్టర్ల యజమానులు
- ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాలు రాక
- పెట్టుబడులు పెరిగాయని రైతుల ఆవేదన



నవతెలంగాణ-నసురుల్లాబాద్

వానాకాలంలో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలి ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు వరికోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, వర్ని, కోటగిరి మండలాల్లో గత 20 రోజుల నుంచి వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. కూలీల కొరత, పెరిగిన కూలి ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.2500 నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది వానాకాలంతో పోల్చితే గంటకు రూ.500 నుంచి 900 దాకా పెరిగిందని రైతులు వాపోతున్నారు.

కూలీల కొరత..

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్, వర్ని, బీర్కూర్, కోటగిరి మండలాల్లో చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు రూ.500 నుంచి 800 వరకు అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలి ఖర్చు పెరగడంతోపాటు ఎక్కువ సమయం పట్టే అవకాశముండటంతో రైతులు హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచక తప్పడం లేదని వరికోత యంత్రాల యజమానులు చెబుతున్నారు.

ఎకరా కోతకు రూ.3వేలు..

హార్వెస్టరుకు ఎకరాకు రూ.2500 చొప్పున అద్దె చెల్లించి పంట కోయిస్తున్నారు. పొలంలో బురద ఉంటే వాటి యజమానులు ఎకరానికి రూ.3వేలకు పైగా వసూలు చేస్తున్నారు. గతేడాది ఎకరా కోతకు రూ.2100 ఉండగా ఈ ఏడు రూ.900లు అదనంగా పెంచారు. దీనికితోడు ధాన్యాన్ని ట్రాక్టరులో పొలం నుంచి ఇంటికి తరలించడానికి ఒక్కో ట్రిప్పునకు రూ.600 చొప్పున ఖర్చవుతుంది. సాగు ఖర్చులు బాగా పెరిగినా.. ధాన్యం ధర మాత్రం పెరగడం లేదని, ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

గంటకు రూ.2200..

నసురుల్లాబాద్ మండల రైతుల సౌకర్యార్థం వరి కోత హార్వెస్టర్‌తో కోసుకునేవారు గంటకు రూ.2200 చెల్లించాలని హార్వెస్టర్ మండల యూనియన్ నిర్ణయించినట్లు ఆ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులందరూ ఇదే రేటును చెల్లించాలని హార్వెస్టర్ యూనియన్ నాయకులు కోరారు.

మా నాన్న పోచారంకే ఓటేయండి

- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

'మా నాన్న బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ బాన్సువాడ నియోజకవర్గాన్ని బంగారు బాన్సువాడగా తీర్చిదిద్దాడు. ఆయనకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి' అని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. నెమ్లి గ్రామంలో పోచారం భాస్కర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో సుభాష్, శిరీష శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా నాన్న కుటుంబ సభ్యులకంటే బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకే ఎక్కువ సమయం ఇస్తారని అన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా మార్చిన ఘనత స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 11వేల డబుల్ బెడ్ రూములు నిర్మించి రాష్ట్రంలోనే బాన్సువాడ ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే 14 వేల కోట్లతో బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు అడిగిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేశామని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. గ్రామంలో కొందరు పెన్షన్, ఇల్లు, సాగునీటి కాలువ మరమ్మతులు కావాలంటూ విన్నవించడంతో పోచారం శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందిన తర్వాత సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మాజీద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు కిషోర్ యాదవ్, వైస్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు యేడే మోహన్, వీరారెడ్డి, నాయిని హన్మండ్లు, సుభాష్, భాస్కర్, భాను గౌడ్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

మంజీరా టు మహారాష్ట్ర

- రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల పరిధిలోగల మంజీరా నది నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా మహారాష్ట్రకు ఇసుక రవాణా కొనసాగుతుంది. అక్రమ ఇసుక రవాణా పట్ల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మంజీరా నది పరివాహక గ్రామాల్లోని శివారు పరిధి నుంచి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, అర్ధరాత్రి సమయంలో మంజీరా టు మహారాష్ట్ర ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని అయినప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెద్ద మొత్తంలో ఇసుక రవాణా కొనసాగడం పట్ల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని సంబంధిత శాఖల అధికారులను ప్రజలు కోరుతున్నారు.



పిచ్చికుక్కల స్వైర విహారం





మద్నూర్ : కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు, వృద్ధుడు

- మద్నూర్‌లో ముగ్గురికి గాయాలు
- బాల్కొండలో గుంపులుగా తిరుగుతున్న వీధికుక్కలు

నవతెలంగాణ-మద్నూర్/బాల్కొండ

పిచ్చికుక్కల రోజురోజుకూ స్వైర విహారం చేస్తున్నాయి. మద్నూర్ మండల కేంద్రంలో ఆదివారం పిచ్చి కుక్కలు ముగ్గురికి తీవ్రంగా గాయపరిచాయి. అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల పాత ఆంధ్ర బ్యాంకు పక్కన గల భోజన హెూటల్ యజమానికి పిచ్చికుక్క తీవ్రంగా గాయపరిచింది. అలాగే అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని మోచిగల్లిలో ఇద్దరికి కుక్క కాటుతో తీవ్రంగా గాయాలయ్యాయి. మండల కేంద్రంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, కొన్ని నెలల క్రితం పిచ్చికుక్క స్వైర విహారంతో చాలామంది తీవ్ర గాయాలకు గురయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా, ఏ వాడలో చూసినా కుక్కల మందలుగా సంచరిస్తున్నాయని చెబుతున్నారు.

బాల్కొండలో భయం.. భయం..

బాల్కొండ: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల దెబ్బకు ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలంటే జనం జంకుతున్నారు. వీటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో ప్రజలు హడలిపోతున్నారు. రాత్రి సమయంలో వాహనదారులపై దాడి చేస్తున్నాయి. పలువురు గాయాల పాలైన ఘటనలు సైతం ఉన్నాయి. స్వైర విహారం చేస్తున్న కుక్కల గుంపు చూసి ప్రజలు భయపడిపోతున్నారు. కొన్ని కుక్కలకు చర్మం ఊడిపోయి వ్యాధుల బారిన పడుతున్నాయని, ఒక కుక్క నుంచి మరో కుక్కకు ఆ వ్యాధి వ్యాపించడంతో అవి మనుషులను కరిస్తే ప్రమాదకరమని ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అధికారులు వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



బాల్కొండ మండల కేంద్రంలో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు